తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
30 మార్చి 2024
పేజీలు : 08
Follow :

## అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో

# సర్కారు భూములు ఆగం



సర్కారు భూమి సర్వే నెం.1000లో ఆక్రమించి నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్

## వందల కోట్ల భూమాఫియా..
## సర్వే నెం. 1000 టార్గెట్..!






అమీన్‌పూర్ ప్రభుత్వ భూమి సర్వే నెం.1000లో అక్రమంగా వేసిన రోడ్డు, ఎంక్రోచ్‌మెంట్

చెరువులో నీళ్లున్నప్పుడు కప్పలన్నీ చుట్టూ వచ్చి చేరతాయి. మనిషి వద్ద సిరిసంపదలున్నప్పుడు మందీమార్బలం పొగుడుతూ వచ్చి చేరిపోతుంటారు. ఇదే తరహాలో భూకబ్జాదారుల వ్యవహారం సాగుతోంది. ప్రభుత్వ భూములు ఖాళీగా కనిపిస్తే చాలు.. లంకెబిందె దొరికినంత సంబరపడిపోతూ దాన్ని వశం చేసుకునేందుకు అవసరమైన జిమ్మిక్కులన్నీ ప్రదర్శిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంటున్న భూబాగోతాలు సర్వత్రా నివ్వెరపరుస్తుండగా.. నలువైపుల నుంచి కమ్ముకొస్తున్న ల్యాండ్ గ్రాబర్స్‌తో సర్కారు భూములన్నీ మాయమైపోతున్నాయి. ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా జిల్లా యంత్రాంగం, స్థానిక రెవెన్యూ పట్టీపట్టనట్టు వ్యవహరించడంతో వందల కోట్ల విలువైన స్థలాలు కనుమరుగుకానున్నాయి. సర్కారు స్థలాలను కాపాడేందుకు ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధా స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అమీన్‌పూర్, మార్చి 29 (జనంసాక్షి)

- నలువైపుల నుంచి గద్దల్లా కమ్ముకొస్తున్న ల్యాండ్ గ్రాబర్స్
- 1016 సర్వే నెంబర్ మాటున మరికొంత స్థలం మాయం
- విచ్చలవిడిగా కమర్షియల్ నిర్మాణాలు, ఇండ్లు, రోడ్లు
- గత కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడీ రిపోర్ట్ ఇచ్చినా బేఖాతర్
- ప్రజావాణికి, తహసీల్దార్‌కు ఫిర్యాదులిచ్చినా అంతా గప్‌చుప్





వార్త మెయిన్ పేజీలో..

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి బిజెపి కృషి

- కేంద్ర క్యాబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు
- బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

వెనుకబడిన వర్గాల అభివృద్ధికి బిజెపి నిరంతరం కృషి చేస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. మహబూబ్ నగర్ లో ఆయన 'జనం సాక్షితో మాట్లాడుతూ..బీసీ కమిషన్ కు రాజ్యాధికార హెూదా కల్పించిన ఘనత ప్రధానమంత్రి కి , భారతీయ జనతా పార్టీకే దక్కుతుందన్నారు. 20 వేల కోట్లతో మత్స సంపద పథకం ద్వారా మత్స్యకారులకు సహకారం అందించిందని, 3 వేల కోట్లతో గొర్రెల పెంపకానికి రుణ సహకారం, చేతివృత్తుల వారి అభివృద్ధి కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద 4లో..



# చెక్ పోస్టుల్లో 3.75 లక్షలు పట్టివేత

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలోని వివిధ చెక్పోస్ట్ ల వద్ద పోలీస్ అధికారులు కేంద్ర సాహిత బలగాలు తనిఖీల్లో చేయగా నారాయణపేట జిల్లాలో 3లక్షల75 వేల నగదు పట్టుబడింది. శుక్రవారం ఏక్లాస్పూర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో 1,50,000 పట్టుకోవడం జరిగింది.దామరగిద్ద మండలంలోని కాన్కుర్తి చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో 2,15,000రూపాయలు పట్టుకోవడం జరిగింది.పట్టుబడ్డ మొత్తం డబ్బులను గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్  తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని ఎస్పీ  ప్రజలను కోరారు.



## కుటుంబ సమేతంగా పుట్టినరోజు వేడుకలు

**చేర్యాల మార్చి 29 (జనం సాక్షి) :**
చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కత్తుల శ్రీలత రెడ్డి 32వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా, బంధుమిత్రుల మధ్య అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి దీవించారు.

## తాలూక స్థాయిలో గిరిజనులం సమావేశం అవుద్దాం

**శివ్వంపేట మార్చి 29 (జనం సాక్షి):**
త్వరలో జరగబోయే పారమెట్ ఎన్నికల్లో గిరిజనులు అనుసరించాల్సిన వైఖరిపై మనమందరం నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో సమావేశం కావాలని గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ తాలూక అధ్యక్షులు సూర్యం చౌహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో 42వేల పైచిలుకు గిరిజనుల ఓట్లు ఉన్నాయని, ఎవరైతే మనని ఆదరిస్తారో, మనలను అక్కున చేర్చుకుంటారో, గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తారో వారికే ఈ ఎన్నికల్లో మద్దతు ఇస్తామన్నారు. భారత రాజకీయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అనాదిగా గిరిజనులకు సరైన రిజర్వేషన్లు అమలు కాకుండా బడా నాయకులు అడ్డుపడుతూనే ఉన్నారని సూర్యం ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉచితంగా డిఎస్సీ మెటీరియల్ పంపిణీ

### ట్రస్ట్ చైర్మన్ కుమారి పద్మారాణి

**వనపర్తి బ్యూరో మార్చి 29( జనంసాక్షి)**
డీఎస్సీ కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్ ఏ-బియూ (సాయమ్మ- బుచ్చన్న) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో 2000 మందికి ప్రత్యేకంగా సిద్ధం చేయించిన మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయాలని ట్రస్ట్ చైర్మన్ కుమారి పద్మారాణి, తెలిపారు. ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు జంగిడిపురంలో గల వాగ్దేవి జూనియర్ కళాశాల లో పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో కూడా మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 3000 మంది నిరుద్యోగ యువతకు గ్రూప్స్ కాంపిటీటివ్ పరీక్షల కోసం, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల కోసం మెటీరియల్ పంపిణీ చేశామని, అదే మాదిరిగా ఇప్పుడు డీఎస్సీ అభ్యర్థుల కోసం సిద్ధం చేసిన మెటీరియల్‌ను పంపిణీ చేయనున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.



## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు

**మక్తల్ మార్చి 29 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఉట్కూర్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల్లో ఈ రోజు సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు లోక్‌సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం అంటే అధికారం కాదు ప్రజలకు సేవ చేయడం అని చూపిన మహనీయులు ఎన్‌టీఆర్

- రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయం
- టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల
- తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంటి ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ తెలుగుదేశం



పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నేతలకు 42 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 1982లో ఇదే రోజున హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారని తెలిపారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పిన గొప్ప మహానుభావుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలంటూ ఇటు పార్టీలోనూ అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉందని, ఇక ముందు కూడా ఇదే అంకిత భావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, పేదల పెన్నిధి అని, సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అని ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డను అందించి ప్రతి పేద వాడి గుండె లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు తెలుగు జాతి పేరును కీర్తి ప్రతిష్టలకే వన్నె తెచ్చిన కృషి వరుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే అధికారికంలోకి రాబోతుందని, తెలంగాణ లో కూడా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి అధికారం చేపడతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మండల అధ్యక్షులు రాము ఉపాధ్యక్షులు శ్రీరామ, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు మహంకాళి దేవాలయం లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్న పిల్లల ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. అనంతరం అయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ ఎన్టీ ఆర్, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని పేదల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తూ కూడు గూడు గుడ్డ అందించి పేదల గుండెల్లో నిలిచి తెలుగోడి ఘనకీర్తిని ప్రపంచానికి చాటిన పార్టీ టిడిపి అని అన్నారు. కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు సూర్య టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ యాదవ్, భీమన్న వినయ మిత్ర యాదవ్, వీరన్న యబన్న చౌదరి, పెంటయ్య భోజప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దామరిగిద్ద మండలంలో టిడిపి నాయకులు టిడిపి ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్



నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్, నాయకులు మోగులప్పా, వీరన్న గౌడ్, బస్వరాజ్, మహేష్, శివకుమార్, రఘు, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను అడుగడుగున అణచివేస్తున్నారు

### -బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య

**గద్వాల నడిగడ్డ, మార్చి 29 జనం సాక్షి.**



తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించనీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అని బహుజన సేన జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాటల్లో అన్ని కులాలకు సమన్యాయం చేస్తానని హామీ ఇవ్వడమే తప్ప చేతల్లో ఏమాత్రం చిత్త శుద్ధి లేదనీ ,20 లక్షల జనాభా కలిగిన మాల సామాజిక వర్గానికి కేమో రెండు ఎంపీ సీట్లు, 60 లక్షల జనాభా కలిగిన మాదిగలకేమో ఒక్క సీటు కూడా లేదని, వరంగల్ ఎంపీ సీటు మాదిగలకు ఇస్తారని మీ పార్టీ నాయకులు అనేక మీటింగ్ లలో చెబుతున్నారనీ, ఇప్పుడేమో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ ఇస్తున్నారని వార్తలు వస్తున్నాయనీ ,ఇదెక్కడి న్యాయం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ నడిచిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు ఇవ్వకపోగా మన మీరు ఇచ్చిన కార్పొరేషన్ చైర్మన్ లలో కేవలం ఒక్క కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వడం జరిగిందనీ, జరగబోయే ఎంపీ ఎలక్షన్ లలో మాదిగలంత ఏకతాటిగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఎస్సీ మోర్చా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేటలో ఏప్రిల్ మొదటి వారంలో నిర్వహించే జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్,జిల్లా అధ్యక్షుడు కృష్ణ పిలుపు నిచ్చారుశుక్రవారం నారాయణపేట జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా జిల్లా అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో విజయ్ కుమార్, కృష్ణ మాట్లాడుతూఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ మోర్చా జిల్లా సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. సమ్మేళనానికి దళితులను ఎక్కువ మొత్తంలో తరలించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర పార్టీ నారాయణపేట జిల్లాకు ప్రాముఖ్యత ఇస్తూ ఎస్ విజయ్ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రకటించినందుకు రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కమ్మరి శంకర్ గారికి క్రాంతి కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ విజయ్ కుమార్‌ను సమావేశంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కే. గోపాల్, వివిధ మండల అధ్యక్షులు ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు ఏ ఆశప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సైదప్ప శాలువాతో ఘనంగా సన్మానించారు.



# సుల్తానకు సావిత్రి బాయి పూలే ఉత్తమ మహిళ పురస్కారం

దౌల్తాబాద్ మార్చి 29(జనం సాక్షి)
అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు, సంక్షేమ పథకాలు, నాయకత్వ లక్షణాలపై దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తలకు, సమాజంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సమాజ సేవకులకు ఉత్తమ సేవలందిస్తున్న వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉత్తమ మహిళలకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే పురస్కారాలు అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.సుధారాణి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్, ఎంవిఎఫ్ జాతీయ



కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ డి.రజిత, జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్యవేదిక మీరా సంఘమిత్ర, పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, బహుజన సాహితీవేత్త జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్‌లు హాజరయ్యారు. వారి చేతుల మీదుగా సన్మానాలు చేసి పురస్కారం అందజేశారు. దానిలో భాగంగానే సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథ పిల్లలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ కు సావిత్రి బాయి పూలే ఉత్తమ మహిళ పురస్కారం అందజేసి, ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుల్తాన ఉమర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మేము చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ సత్కారం, పురస్కారం అందజేసిన డిబిఎఫ్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సత్కారం మరింత బాధ్యత పెంపొందించిందని ఇదే ప్రోత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, కార్యదర్శి ఏగొండ స్వామి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి ముహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



## నామకరణ మహోత్సవంలో పాల్గొన జెడ్పి చైర్ పర్సన్

గద్వాల నడిగడ్డ, మార్చి 29 (జనం సాక్షి)
గద్వాల పట్టణంలోని వేణుకాలనీకి చెందిన కొండపల్లి రాధాకృష్ణ మనవరాలు నామకరణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ హాజరైనారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బబు,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్, నాగేంద్ర యాదవ్,జమ్మిచేడు సురేష్, తుమ్మల నరసింహులు, నాగులు యాదవ్, రంజీత్, టిఎన్ఆర్ జగదీష్, మనోజ్, దదవాయి నర్సింహులు, బిల్డర్ రామకృష్ణ, శ్రీనాథ్ రెడ్డి, ఈశ్వర్, జైపాల్ రెడ్డి, బోరుబండి వీరన్న, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ జన్మదిన వేడుకలు.

కల్వకుర్తి మార్చి 29 (జనం సాక్షి)
కల్వకుర్తి పట్టణంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు ఆయన ఇంటి ఆవరణ వద్ద కేక్ కట్ చేసి గజమాలతో శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేశ్,కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ జాగృతి అధ్యక్షులు దారమోని గణేష్, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పట్టెపు కిషోర్, దళిత జర్నలిస్టుల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ, జగబోయిని పల్లి టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, బహుజన సమాజ్ పార్టీ ఊరుకొండ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ వంశీ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు రాజు, రమేష్, రవి, శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బార్డర్ చెక్ పోస్టులు వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలి

కృష్ణ మార్చి 29 (జనం సాక్షి)
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలం పరిధిలోని జాతీయ సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో భద్రత పెంచడం జరిగింది. చెక్ పోస్టులు వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని కృష్ణ ఎస్సై నవీద్ పోలీసు అధికారులకు తెలిపారు. సరిహద్దుల్లో చెక్ పోస్టులైన కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్ మరియు చెగుంట చెక్ పోస్ట్. ఏర్పాటు చేయడం జరిగింది. చెక్ పోస్టుల వద్ద కేంద్ర సాయుధ పోలీస్ (ఐటి బిపి) బలగాలతో పోలీస్ లతో పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం ఇతర విలువైన వస్తువులు మొదలగునవి రవాణా చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్ల రిజిష్టర్ లో రికార్డ్ చేయాలని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృష్ణ మండలం ప్రజలు, సహకరించాలని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో ఎడ్ కానిస్టేబుల్ గోపి కృష్ణ, పీసీ కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి బ్యూరో మార్చి 29 (జనం సాక్షి)
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్ శ్రీదేవి కుమారుడు బి.ఆర్. యస్ యువజన నాయకుడు పి.శ్రీకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా హనుమాన్ టేకిడి యందు రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి చీర్ల.కృష్ణా సాగర్, ఎమ్ సి. మెంబర్ గొనూర్.యాదగిరి ఆధ్వర్యములో ఏర్పాటు చేశారు..ఈ రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొనీ శిబిరాన్ని ప్రాంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శ్రీకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పుట్టినరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన శ్రీకర్ గౌడ్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్, నందిమల్ల. అశోక్, బండారు. కృష్ణ, మాధవ్ రెడ్డి, జోహెబ్, తోట శ్రీను, శ్రీకర్ గౌడ్ యువసేన పాల్గొన్నారు.

# నేడు శివ్వంపేటకు రఘునందన్ రావు రాక

శివ్వంపేట మార్చి 29 జనంసాక్షి :
ఈ నెల 30 న శివ్వంపేట మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశానికి బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునందన్ రావు పర్యటన సంబంధించిన వివరాలను వెల్లడించారు. త్వరలో జరగబోయే లోకసభ ఎన్నికల్లో సంస్థాగతంగా పార్టీని ఏ విధంగా తీర్చిదిద్దాలే, అదేవిధంగా ప్రచార పర్వానికి సంబంధించిన అంశాలను, అలాగే ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహం, విధానాలపై చర్చించి, పార్టీ శ్రేణులకు రఘునందన్ దిశా నిర్దేశం చేస్తారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దపులి రవి వెల్లడించారు. ఈ మండల పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని చండి జేఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, కాబట్టి నాయకులు, కార్యకర్తలు సకాలంలో నిర్ణయిత గడవకుండా ముందే సమావేశం చేరుకోవాల్సిందిగా పెద్దపులి రవి కోరారు.



# శ్రీ చైతన్య స్కూలుకు తాళం వేసిన మున్సిపల్ అధికారులు



చేర్యాల మార్చి 29 (జనం సాక్షి) :
చేర్యాల పురపాలక సంఘం పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ ఆస్తి పన్ను బకాయి చెల్లించలేదని కారణంతో శుక్రవారం చేర్యాల మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి పాఠశాలకు తాళం వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ.. అత్యధిక పన్నులు ఉన్నటువంటి స్కూల్స్, కాలేజీలు, ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు బకాయిలు చెల్లించాలని, పట్టణంలోని ప్రజలందరూ వారి వారి ఆస్తి పన్నులు ఇంట్రెస్ట్ పై 90శాతం రాయితీ ఉన్నందున ఇట్టి అవకాశాన్ని మార్చి 31లోగా చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేర్యాల పట్టణ అభివృద్ధికి వ్యాపార వర్గాలు పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జే. ప్రభాకర్, సిబ్బంది సర్వర్, శ్రీనివాస్, శశి ప్రీతం, నాయకం గంగాధర్, వెంకటేష్, గుడాల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.





## వనపర్తిలో తెలుగుదేశం పార్టీ 42వ వార్షికోత్సవ వేడుకలు

వనపర్తి బ్యూరో మార్చి 29 (జనం సాక్షి)
వనపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు మాట్లాడుతూ 19 82 లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుజాతి గౌరవాన్ని భారతదేశ శిఖరాలపై జెండాను ఆవిష్కరించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కిందని ఆయన కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. 42వ తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులకు జెండాను మోసిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో తెలుగుదేశం నేతలు హెూటల్ బలరాం, మేదరి బాలయ్య, ఎండి దస్తగిరి నందమూరి బాలకృష్ణ అభిమాని దస్తగిరి డి బాలరాజ్, కొత్త గొల్ల శంకర్, గొల్ల వెంకటయ్య న్యాయవాదులు మోహన్ కుమార్ యాదవ్, ఫారుక్, తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేర్యాలలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

చేర్యాల మార్చి 29 (జనం సాక్షి) :
గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం పురస్కరించుకొని చేర్యాల పట్టణం ఇండియా మిషన్ కాంపౌండ్ ఐఎంఐ



ఆవరణలో స్థానిక సంఘ కాపరి పి.ప్రభుదాస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు సిలువలోని మాటలు ఏడుగురు సంఘ నాయకులతో మాట్లాడించడం జరిగింది అని అన్నారు. గుడ్ ఫ్రైడే ప్రపంచమంతా జరుపుకుంటూరని, దేవుడు మానవుల పట్ల ప్రేమ కనికరము జాలి దయ చూపుతారని తెలియజేస్తూ అదేవిధంగా మానవులైన మనము మనం కూడా మానవుల పట్ల ప్రేమ దయ జాలి కనికరం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెన్ని, ప్రకాశం, డేవిడ్, డానియల్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భరత్ ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

### ఎల్లెని సుధాకర్ రావు

వీపనగండ్ల మార్చి 30 (జనం సాక్షి): మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎలేని సుధాకర్ అన్నారు. సుధాకర్ రావు మాట్లాడుతూ..వికసిత్ భారత్ కోసం రాబోయే 20 సంవత్సరాలలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకొనే అనేక విప్లవాత్మకమైన మైన నిర్ణయాలతో దేశం అతిపెద్ద 3వ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని తెలిపారు. అదే విధంగా 500 సంవత్సరాల కల అయోధ్య లో రామ మందిర నిర్మాణం కేవలం బీజేపీతోనే నరేంద్ర మోదీ కఠోర శక్తి, అకుంఠిత దీక్ష ద్వారా సాధ్యం అయిందని వారు అన్నారు. మన భారతదేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోదీని మూడవ సారి ప్రధానిగా ఎన్నుకోవాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని ఈ సందర్భంగా తెలిపారు.



## ముస్లిం సోదరులకు వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇఫ్తార్ విందు

వెల్దుర్తి మార్చి 29 (జనం సాక్షి): వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. స్థానిక జమాయి మసీదులో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు హౌసుల మల్లేశం చారి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయగా ఉపవాస దీక్షలు పండ్లు తినిపించి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి విరమింప చేశారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభివృద్ధికి బిజెపి కృషి

13 వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని దీంతో 30 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటికి తెలంగాణలో రెండు లక్షల పైచిలుకు గృహ నిర్మాణాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిధులు ఇవ్వడం జరిగిందని, పథకాలు ప్రకటించడమే కాకుండా నూటికి నూరు శాతం లబ్ధిదారులకు చేరే విధంగా పనిచేసే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావడానికి ప్రజలు బిజెపికి ఓటు వేయాలని ఆయన కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలాలు నేరుగా అందేందుకు పేదలకు ఉచితంగా బ్యాంకు ఖాతాలను తెరిపించి, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల డబ్బులను లబ్దిదారుల ఖాతాలో నేరుగా వేయడం జరుగుతుందన్నారు. వందకు వందశాతం రైతులకు మేలు చేసేది కేంద్రంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, దేశంలో 45 కోట్ల మంది రైతులకు పంట సహాయం కింద సంవత్సరానికి 6000 నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, 22 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రెట్టింపు చేసిన ఘనత ప్రధాని మోడీ కే దక్కుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి రవాణా

తూప్రాన్ మార్చి 29 (జనం సాక్షి): తూప్రాన్ మున్సిపల్ పరిదిలోని 10వ వార్డు వెంకటాపూర్ (పిటి) శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 164.165.166. భూమిలోనుండి రాత్రి వేళలో విచ్చల విడిగా ఎలాంటి అనుమతి లేకుండా రాత్రి వేళలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. రెండు గ్రామాలలో చెరువు లు, కుంటల నుంచి అక్రమంగా మట్టిని జెసిబి సహాయంతో టిప్పర్లలో మట్టిని తరలిస్తున్నా కపాడ ల్సిన ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో నిద్ర పోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామాల చెరువులను అదికారులు సందర్శించి మట్టి మాఫియా చేస్తున్న ఆ నాయకులపై ఇప్పటి వరకు ఒక్క కేసు నమోదు చేయలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మట్టి మాఫియాకు అడ్డు రాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులకు బహుమతులు , విందులు ఇస్తు పబ్బం గడుపుకుంటు లక్షలు సంపాదిస్తున్నాడని తన మట్టి మాఫియా దందాకు ఇబ్బంది కలుగకుండా పార్టీ లు మ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, ఒక పక్క మెదక్ జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి రవాణాపై ఉక్కు పదం మోపుతుంటే స్థానిక అదికారులు మాత్రం లంచాలకు అలవాటు పడి ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపిస్తున్నారు, రాత్రి పగలు అని తేడా లేకుండా టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్ట రాజ్యాంగ మట్టిని రవాణా చేస్తున్నారు. ఇలాగే కొన్ని రోజులు మట్టి రవాణా చేస్తే భూగర్భ జలాలు అడుగంటుక పోయి నీరు దొరకని పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంతేకాకుండా అంత పెద్ద పెద్ద గుంతలు తీయడం వల్ల నోరులేని మూగజీవాలు, పశువులు నీళ్లు తాగడానికి వెళ్లి అందులో పడి చనిపోయే



అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి మట్టిని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని గ్రామస్తులు రైతులు హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలు మరోసారి జరగకుండా చూడాలని ఉన్నత అధికారులను కోరుతున్నట్లు మీడియా సమావేశంలో రైతులు, గ్రామస్తులు తెలియజేశారు. ప్రభుత్వ భూములకు ఫినిషింగ్ వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీజేపీ తలపెట్టిన నమో యాప్ మైక్రో డొనేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం



పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు

సదాశివపేట మార్చి 29 (జనం సాక్షి): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారి పిలుపుమేరకు "నమో ఆప్ మైక్రో డొనేషన్ క్యాంపెయిన్ 'కార్యక్రమాన్ని ఈ రోజు 29/03/2024 ఉదయం 11 గంటలకు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రారంభించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి విచ్చేసినారు. ఇట్టి కాయాక్రమాన్ని ఉద్దేశించి సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ పులిమామిడి రాజు మాట్లాడుతూ నమో యాప్ ద్వారా భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరూ మరియు మన స్నేహితులు, బంధువులు, ప్రతి ఒక్కరు కూడా తనకు తోచినంత ఫండ్ ను వంద రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు నమో యాప్ ద్వారా బిజెపి పార్టీకి చెల్లించవలసిందిగా కోరడం జరిగింది. దీని కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త గట్టిగా పని చేసి మన అన్న దుబ్బాక టైగర్, తెలంగాణ ప్రజల గొంతుక మాధవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ కుటుంబ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓడెల మాణిక్ రావు, కొలుకూరి రాజశేఖర్, చారి, పదాధికారి డాక్టర్ రాజు గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, ఎన్నారై విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పాపన్న, శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, శ్రీనివాస్, కూచిని సతీష్, జంగన్న, ఆదిత్య, మహిళా నాయకులు సత్యవతి, మీనా గౌడ్, తేజస్విని, అరుణ, ఈశ్వరి రెడ్డి, గొర్రిల్లా శివలింగం, వి.శ్రీశైలం, మల్లెం లక్ష్మణ్, నల్ల సాయి కిరణ్, లింగమూర్తి, సోమశంకర్, నియోజకవర్గంలో ఉన్నటువంటి శక్తి కేంద్రం ఇంచార్జ్ లు, మరియు ఆ పై స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిప్పర్స్ యూనియన్ అధ్యక్షునిగా వాసిమల్ల రమేష్

బెజ్జంకి, మార్చి 29, (జనం సాక్షి): మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహా టిప్పర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాసిమల్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా కుట్టయ్యల్ల (అడుకాని) నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా ఎర్రవెల్లి వెంకటేష్, సహాయ కార్య దర్శిగా ధోనే లింగరావు,కోశాధికారిగా దుమాల సురేష్,కార్యవర్గ సభ్యులుగా దుమాల మహేష్, ఐలేని లచ్చిరెడ్డి, సంఘ స్వామి, దోనే శ్యామ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యావసర వస్తువుల రవాణాలో సేవలను అందిస్తామని అన్నారు.

## దుంపలకుంట చౌరస్తాలో ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధం

కొల్చారం మార్చి 29 (జనం సాక్షి) మండలం దుంపలకుంట సమీపంలో ప్రమాదవశాత్తు స్కూటీలో మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది. పట్లు రామ్ చరణ్ సింగ్ అనే వ్యక్తి మొబైల్ షాప్ నిర్వహిస్తున్నారు. తన షాప్ ముందు ఎలక్ట్రిక్ స్కూటీ వాహనానికి చార్జింగ్ పెడుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి స్కూటీ పూర్తిగా దహనమైంది. వెంటనే స్పందించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ వాహనం పూర్తిగా కాలిపోయింది ఎవరికి ఎలాంటి హాని కలగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

కోడేరు మార్చి 29 (జనం సాక్షి) మండల పరిధిలోని సింగాయిపల్లి తండాలో ఎక్సైజ్ అధికారులు నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి (400) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది.తయారు దారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగిరెడ్డి తెలిపారు నాకు సారా ఎవరు తయారుచేసినా సరే చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని.వారు అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ కొల్లాపూర్ సిఐ నాగిరెడ్డి, కొల్లాపూర్ ఎస్సై హనుమంతు పాల్గొన్నారు.



# నేడు శ్రీ శంకరలింగేశ్వర స్వామి రథోత్సవం



## కొలిచిన భక్తుల కొర్కెలు తీర్చే భోళా శంకరుడు

**మక్తల్ మార్చి 29 (జనం సాక్షి)**

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని సరిహద్దులో గల ఇడ్లుర్ శంకర్ లింగేశ్వర స్వామి రథొత్సవం శనివారం సాయంత్రం 6.15 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమీటి సభ్యులు సిద్దన్న గౌడ, తాయప్పలు తెలిపారు. ఈ రథోత్సవాలను తిలకించడానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు, ఆంద్రప్రదేశ్, గుజరాత్, మహరాష్ట్రలకు చేందిన భక్తులు హాజరై రథొత్సవాన్ని తిలకిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలు ఉగాది పండుగ వరకు భక్తులు జరుపుకుంటారు. ఈ జాతరలో ఎద్దుల సంత ఎంతో ప్రత్యేకత. అలయ చరిత్ర భక్తులు కోరిన కోరికలు తీర్చే భోళాశంకరుడిగా, కొలచిన భక్తుల కొంగు బంగారంగా ఇటు తెలంగాణ, అటు కర్నాటక భక్తుల అరాధ్య దైవంగా భాసిల్లుతున్నాడు శ్రీశంకరలింగేశ్వర స్వామిగా. మక్తల్? నియోజకవర్గం కర్నాటక సరిహద్దులోని సమస్తాపూర్? ఇడ్లూరు గ్రామ సరిహద్దులోవేలసిన శ్రీశంకరలింగేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చేందింది. అలయ చరిత్ర......ఊట్కూరు మండలం కొల్లూరు గ్రామ పంచాయితీ పరిదిలోని సమస్తాపూర్? గ్రామ సమీపంలో వేలసిన శ్రీశంకరలింగేశ్వర స్వామి వారు పశువు కాపరులతో కలిసి తిరుగుతు వారితో అడుతుపాడుతు ఉండేవాడని పూర్వికులు చేబుతుంటారు. అలా ఓరోజు అందరితో కలిసి ఉంటునే అదృష్యమవ్వడం జరిగిందని పూర్వికులు చేబుతుంటారు. అనంతరం సమస్తాపూర్?, ఇడ్లూరు గ్రామాల మద్యన గల రెండు వాగుల సంగమం మద్యన శ్రీశంకరలింగేశ్వర స్వామిగా వేలసినట్లు ప్రతితి. ఈదేవాలయానికి ఒక ప్రత్యేకమైన విశిష్టత ఉంది. ప్రతి రోజు సూర్యోదయం కాగానే సూర్యకిరణాలు స్వామివారి (మూలవిరాట్?) విగ్రహాంపై పడుతుంటాయి. దేవాలయం కుడి భాగంలో ఉన్న నందీశ్వరుడి విగ్రహాం స్వేదరంధ్రాలు(ముక్కు) నుండి ప్రతి రోజు నీటి చుక్కలు నేటికి పడుతుండటం విశేషం. ఇది ఎన్నో ఏళ్లుగా జరుగుతుంది. దేవాలయానికి వచ్చిన ప్రతి భక్తుడు నంది విగ్రహాన్ని తప్పకుండ దర్శనం చేసుకుంటారు. కర్నాటక రాష్ట్రం నుండే వచ్చే భక్తుల సౌకర్యార్థం కర్నాటక ప్రభుత్వం నిధులను కేటాయించి బ్రిడ్జీ నిర్మాణం చేపట్టారు. తెలంగాణ నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం నిధులను కేటాయించి బ్రిడ్జీ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం దేవాలయం ముందు భాగంలో అలయ కమీటి అధ్వర్యంలో రూ25 లక్షలతో నూతనంగా మరో కల్యాణ మండపాన్ని నిర్మించారు



# పెంచిన ఉపాధి హామీ కూలీ రేటు చెల్లించాలి

**మక్తల్ మార్చి 29(జనం సాక్షి)**

పెంచిన కూలీ రేటు రూ.300 లభించేలా ప్రభుత్వ విధానం మార్చాలని బిజెపి మాధ్వార్ గ్రామం అధ్యక్షులు వి.శ్రీనివాస్ చారి ప్రకటనలో డిమాండ్ చేశారు. అందుకోసం కొలతల ప్రకారం కూలి ఇచ్చే విధానం రద్దు చేయాలని కోరారు. గతంలో ఉపాధి హామీ కూలి రూ. 272 ఉండేదని, రూ. 300కు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు ఇచ్చిందని, గతంలో నిర్ణయించిన కూలి రూ. 272 జిల్లాలో ఒక్కరికి కూడా దక్కలేదని, 300 కి పెంచి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.

# సిఎంబి చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 29(జనం సాక్షి):**



జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎంబి చర్చిలో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చ్ చైర్మన్ కె.ఎస్ జోసెఫ్ మాట్లాడుతూ లోకంలోని ప్రతి ఒక్కరి పాప పరిహారార్థ నిమిత్తమై ప్రభువైన యేసుక్రీస్తు వారు సిలువపై రక్తము కార్చి మృతినుందాడని అందు నిమిత్తమే ప్రతి ఒక్కరు ఈరోజు శుభ శుక్రవారం గా జరుపుకుంటున్నామని అన్నారు. లేఖనాల్లో రాసి ఉన్న దాని ప్రకారంగా ప్రభువైన ఏసుక్రీస్తు వారు సిలువపై మృతి నొంది తర్వాత మూడు రోజులకు తిరిగి మృత్యుంజయుడుగా లేచాడని అన్నారు. అనంతరం ఏసుక్రీస్తు సిలువ వేయబడు సమీపంలో మాట్లాడిన 7 మాటలను గురించి సంఘ పెద్దలు క్రైస్తవులందరికీ విపులీకరించి చెప్పారు. ఈ ఆరాధన కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా, నథనీల్ మరియు మహిళలు, యవనస్తులు, పెద్దలు సుమారు 250 మంది పాల్గొన్నారు.

# నేడే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణ శిబిరం

**గద్వాల నడిగడ్డ, మార్చి 29 (జనం సాక్షి)**

గద్వాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణ శిబిరం శనివారం స్థానిక కె ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సరిత తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఎక్సేంజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, సి డబ్ల్యూ సి మెంబర్ కొప్పుల రాజు,ఏఐసిసి రోహిత్ చౌదరి, ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరవుతారనీ,కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కన్వీనర్ల,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని ఆమె కోరారు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన జర్నలిస్ట్

**మల్దకల్ మార్చి 29 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా వద్ద ముస్లిం సోదరులైన అబ్బు అన్వర్ మహబూబ్‌లకు జర్నలిస్ట్ శ్రీనివాస్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. శుక్రవారం 18వ రోజున ఒక పొద్దులో ఉన్న అబ్బు అన్వర్,మహబూబ్‌లకు ఖర్జూర తినిపించారు.రంజాన్ నెలలో నెల రోజులపాటు కఠినమైన ఉపవాసం ఉండడంతో అల్లా దయతో ప్రార్థించారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

**మల్దకల్ మార్చి 29 (జనం సాక్షి)**

మల్దకల్ మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముందర108 వాహనం ఢీకొని కురువ గోవర్ధన్ గురువారం రాత్రి 10 గంటలకు నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా వెనుక నుండి వచ్చి ఢీకొనడం జరిగింది.ఆ108 వాహనం ముసల్ గౌడ్ పెట్రోల్ పంపు దగ్గర డీజిల్ పోసుకొని యమ స్పీడ్ రావడంతో ఈ ప్రమాదం సీసీ కెమెరాలో రికార్డు అయింది.మల్దకల్ మండల పిహెచ్‌ఈఎల్ ఈ వాహనం ఉన్నది.గోవర్ధన్ కు స్వల్ప గాయాలయ్యాయి.

# భారతీ విద్యా నికేతన్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**మఖ్తల్ మార్చి 29 (జనం సాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని భారతీయ విద్యా నికేతన్ స్కూల్‌లో పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ ఉపయోగించి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఎలా పునాదులు వేసుకోవాలో లీడ్ మేనేజర్ శుభశ్రీ అద్భుతంగా వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాఘవేంద్ర రావు, ఛైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, లీడ్ కో ఆర్డినేటర్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# కోడేరు మండలంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**కోడేరు మార్చి 29 (జనం సాక్షి)**

మండలం లోని శుక్రవారం రోజు నర్సాయి పల్లి చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో భాగంగా ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, వారి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశించిన కదలని రెవెన్యూ యంత్రాంగం

- ధరణి సాకుతో రెవెన్యూ అధికారుల కాలయాపన
- గుంట భూమి లేకున్నా పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వబడును
- పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు రైతుబంధు, రైతు బీమా సైతం ఫ్రీ
- ఇది కొల్చారం రెవిన్యూ అధికారుల పని తీరు



**కొల్చారం మార్చి 29 (జనం సాక్షి)**

అర్హులైన రైతుబంధు ఇస్తామని గతంలో భూములు లేకుండా రైతుబంధు ద్వారా చాలామంది లబ్ధి పొందారని అలాంటి వాటి పేర్లన్నీ రికార్డుల నుంచి తొలగించాలని రెవెన్యూ అధికారులను రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది. అయినప్పటికీ కొల్చారం మండల రెవెన్యూ సిబ్బంది పనితీరులో మార్పు కనిపించడం లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. గతంలో పలుసార్లు దినపత్రికలలో, టీవీ ఛానల్లో రంగంపేటలో ఒక వ్యక్తి గుంట భూమి లేకుండా రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతున్నాడని అనేకసార్లు ఫిర్యాదులు వచ్చాయి అయినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించలేదు ఇప్పటికీ రైతుబంధు ద్వారా డబ్బులు అతని ఖాతాలో.. జమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశించిన ముఖ్యమంత్రి ఆదేశించిన తమ పనితీరులోమార్పు ఉండదని అవినీతికి అమ్ముడు అవుతామని నిరూపిస్తున్నారు కొల్చారం మండల రెవెన్యూ అధికారులు. రెవెన్యూ అధికారుల పనితీరుకు నిలువుద్దంగా నిలుస్తున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను సైతం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళలో పార్టు బీలో పెట్టిన రెవెన్యూ అధికారులు... గుంట భూమి లేకున్నా పట్టాదారు పాసు పుస్తకం జారీ చేసిన సంఘటన లు కొల్చారం మండలంలో సర్వసాధారణంగా మారాయి. తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు పట్టా పాస్బుక్కులు ఇవ్వని రెవెన్యూ అధికారులు భూమి లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడమేమిటని రైతులు ప్రశ్నిస్తున్న రెవెన్యూ అధికారులు తమ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం... కొల్చారం మండలం రంగంపేటలో సర్వే నంబర్ 231 లో సుమారు 200 కు పైగా ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ ప్రభుత్వ భూమి లో గుంట భూమి లేని రైతులకు సైతం కొందరికి రెవెన్యూ అధికారులు బై నెంబర్తో పట్టా పాస్ బుక్కులు జారీ చేశారు. సర్వే నంబర్ 231/321లో గుంట భూమి లేని గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి 20 గుంటలు సాగులో ఉన్నట్లు పట్టా పాస్ పుస్తకం జారీ చేశారు. ఆ రైతుకు 10 విడతలుగా సుమారు రూ.50 వేల రూపాయలు రైతుబంధు కింద డబ్బులు వచ్చాయి. రైతుబంధు డబ్బులు రావడంతో పాటు రైతు బీమా కూడా వర్తిస్తుంది గుంత భూమి లేని వ్యక్తికి పట్టాపసుపుస్తకం జారీ చేయడం ఏమిటి రైతుబంధు రైతు బీమా వర్తింపజేయడం ఏమిటంటే గ్రామంలోని రైతులు బాటంగా ప్రశ్నిస్తున్న రెవెన్యూ అధికారులు తమ సప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం లేదు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమ తప్పును సరిదిద్దుకొనడంతో పాటు గుంట భూమి లేకుండా రైతుబంధు పట్టాదారు పాసుపుస్తకం పొందిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదుచేసి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం డబ్బులు రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కలెక్టర్ అదనపు కలెక్టర్లు ఆదేశించిన కదలని రెవెన్యూ యంత్రాంగం

ఇటీవల కొల్చారం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జస్ట్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొల్చారం మండలం రంగంపేట సంగాయిపేట గ్రామాలలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్లో విచారణ జరిపి పొజిషన్లో లేని వ్యక్తి పేరును పహానిలో ఉండే తొలగించాలని ఆదేశించినప్పటికీ కొల్చారం తాసిల్దార్ నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తూ



ఉండడం పలు సందేహాలకు తావిస్తున్నది. అలాగే కొల్చారం మండలం దుంపలకుంట చౌరస్తా లో ఏడుపాయల టీ జంక్షన్ వద్ద ప్రభుత్వ అసైన్డ్ భూములలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను కూడా నోటీసులు ఇచ్చి నిర్మాణం పనులు నిలిపివేయించాలని ఆదేశించిన రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖల అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వెంటనే అక్రమ నిర్మాణాలను ఆపివేయించాలని పొతంశెట్టిపల్లి, యనగండ్ల గ్రామస్తులు కోరుతున్నారు.

# వేసవి కాలంలో పిల్లలని జాగ్రత్త చూసుకోవాలి

## నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్

**నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 29(జనంసాక్షి):**

వేసవి సెలవుల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు నాగర్ కర్నూల్ డిఎస్పీ మాట్లాడుతూ, కుంటలు, కాలువలు, చెరువులలో ఈత నేర్చుకోవడం అంత సురక్షితం కాదు. ఈత నేర్చుకునేటప్పుడు పెద్దల సంరక్షణలోనే నేర్చుకోవాలి. ఈత నేర్చుకునే సమయాల్లో సేఫ్టీ జాకెట్స్ లేదా గాలి ట్యూబ్లను తప్పనిసరిగా వాడాలి. పిల్లలను తల్లిదండ్రులు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లకుండా చూసుకోవాలి. వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలి.



# ట్యాంక్ బండ్ కాదు ఇది గుదిబండ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్లో అసంపూర్తిగా పూర్తిగా ఉన్నది ట్యాంక్ బండ్ కాదని ఇది గుదిబండ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ దగ్గర సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని కుంభకోణాలే జరిగాయని అందులో మినీ ట్యాంక్ బండ్ కూడా ఒకటని, 50 కోట్ల రూపాయల తో ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టినా ఏమాత్రం పనులు పూర్తి కాలేదని, ఇష్టానుసారంగా చెరువును ఇటు ట్యాంక్ కాకుండా అటు బంక్ కాకుండా చేశారని ఆయన ఆరోపించారు. నేను ఇటీవల ట్యాంక్ బండ్ పర్యవేక్షణ కూడా చేయడం జరిగిందని , ఎలాంటి ప్లానింగ్ లేకుండా ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని ఆయన చెప్పారు. అసంపూర్తిగా ఉన్న ఈ ట్యాంక్ బండ్ కు నిధులు ఎక్కడ నుంచి వస్తాయో కూడా క్లారిటీ లేదని ఆయన చెప్పారు. గత అనుభవాలు మనకు ఎన్ని నేర్పిన వాటిని గత ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని, ట్యాంక్ బండ్ నీటివల్ల కాలనీలు మునిగిపోయాయని, మురికి కాలువ నీరు ఇండ్లలోకి వచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో వీలైనంత త్వరగా డ్రైనేజ్ లను పూర్తిచేసి స్వచ్ఛ మహబూబ్ నగర్ ను తయారు చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్తో కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు . సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సి.వసంత, సి.రాఘవేంధర్, ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ధర్మాపూర్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాటి నర్సప్ప మరణం కళాకారులకు తీరని లోటు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రముఖ చిత్ర కారుడు కవి తాటి నర్సప్ప మరణం కళా కారులకు తీరని లోటని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ ,ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి అన్నారు .శుక్రవారం లైన్ వాడ లోని తాటి నర్సప్ప స్వగృహనికి వెళ్లి వారి కుటుంబికులను పరామర్శించించారు. చిత్ర కారుడు తాటి నర్సప్ప ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వహయాంలో జన్మభూమి ప్రజలవద్దకు పాలన పాలు కార్యక్రమంలో ఛాయా చిత్రాలను గీసిన ప్రజలను చైతన్య పరిచిన మహోన్నత చిత్రకారుడు అని అయన ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చి వారి కుటుంబసభ్యులకు మనో ధైర్యాన్ని కలిగించాలని కోరారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మల్దకల్ మార్చి 29 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కరుణామయుడైన యేసు ప్రభువును సిలువ వేసిన రోజైన గుడ్ ఫ్రైడే అయితే... ఆ తర్వాత యేసు పునరు జీవించిన ఆదివారం రోజున ఈస్టర్ అని గుర్తు చేశారు. ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలను కొనియాడారు. శత్రువుల పట్ల క్షమ ఆకాశమంతటి సహనం అవధులు లేని త్యాగం... ఇవి జీసస్ తన జీవితం ద్వారా మానవాళికి ఇచ్చిన గొప్ప సందేశాలని అన్నారు. ఈ సందర్భంగా మల్దకల్, అమరవాయి, పాల్వాయి, కుర్తి రావులు చెరువు, బిజ్వారం విఠలాపురం, ఏల్కూరు, తాటికుంట, మద్దెలబండ తదితర గ్రామాలలో చర్చిలలోని క్రైస్తవులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.